MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 01-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# ఎర్రజెండా నీడన సొంత సామ్రాజ్యమా



...ఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కాంగ్రెస్ లోకి?
కోమటిరెడ్డితో స్నేహం.. పార్టీ మారతారా ?

- మునుగోడు సీపీఐలో ఎమ్మెల్సీ నెల్లికంటి తీరుపై భగ్గుమంటున్న క్యాడర్!
- కాంగ్రెస్ ఎమ్మెల్యేతో దోస్తీ వెనుక మర్మమేమిటి?
- దళిత, గిరిజన నేతలకు అన్యాయం!
- తన సామాజిక వర్గ రాజకీయాలతో మునుగోడులో పార్టీ ఖతం.?
- మునుగోడులో హాట్ టాపిక్‌గా మారిన ఎమ్మెల్సీ సత్యం వ్యవహారశైలి!

మునుగోడు, క్రైమ్ మిర్రర్ :




ఉద్యమాల గడ్డ, కమ్యూనిజానికి కంచుకోటగా పేరొందిన, మునుగోడు నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీలో, ఇప్పుడు అంతర్గత విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే కేడర్, ఇప్పుడు తమ నాయకత్వం పైనే అసంతృప్తి గళం విప్పుతోంది. ముఖ్యంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వ్యవహారశైలిపై, నియోజకవర్గ వ్యాప్తంగా సొంత పార్టీ శ్రేణుల్లోనే తీవ్ర చర్చ నడుస్తోంది.! పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి, వ్యక్తిగత ప్రాబల్యం కోసమే, ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

4లో

## మోడీ పాలనలో దేశానికి ప్రమాదం

- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే బాధ్యత కమ్యూనిస్టులదే..
- కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది
- ఖమ్మం బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ... బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా త్రీ టౌన్ లో రెడ్ షర్ట్స్ అండ్ శారీస్ ధరించి 'యర్రా' కవాత్
- దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోనూ ప్రమాదం

2లో



## బీవీఆర్ఐటీ లో మూడవ రోజు ఈ బాజా సే ఇండియా 2026 పోటీలు

- టెక్నికల్ ఇన్‌స్పెక్షన్, బ్రేక్ టెస్ట్‌లలో బగ్గీల సత్తా
- డైనమిక్ ఈవెంట్స్‌లో విద్యార్థుల ఇంజనీరింగ్ ప్రతిభ
- 42 వాహనాలకు టెక్నికల్ క్లియరెన్స్, 35 బగ్గీలు ఫైనల్‌కు అర్హత
- రేపు ఫైనల్ ఎండ్యూరెన్స్ రేస్ ఉదయం 8:30 నుంచి
- క్లాస్‌రూమ్ వెలుపల అనుభవాధారిత విద్యపై నిపుణుల చర్చ
- అకాడమియా–ఇండస్ట్రీ గ్యాప్ తగ్గించడమే లక్ష్యం
- బాజా సే ఇండియా ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ లెర్నింగ్
- భద్రతా ప్రమాణాలతో నాణ్యమైన పోటీ నిర్వహణ


7లో



## వామ్మో వీధి కుక్కలు ప్రతి వీధిలో గొర్రెల మందను తలపిస్తున్న కుక్కల గుంపు వీధుల్లో రోజంతా స్వైర విహారం

- గుండెల్లో దడ పుట్టిస్తున్న వైనం
- తీవ్ర భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు
- బాధితులను పరామర్శించిన డిఎంహెచ్వో, డిపిఓ

# ఎర్రజెండా నీడన.. సొంత సామ్రాజ్యమా..!?




నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, పార్టీలో సమూల మార్పులు వచ్చాయని కార్యకర్తలు, అంతర్గత సంభాషణల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.! పార్టీ బలోపేతం కంటే తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని, తయారు చేసుకునే పనిలో ఆయన నిమగ్నమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.! ముఖ్యంగా మండల స్థాయిల్లో పాత తరం నాయకులను, పార్టీకి దశాబ్దాలుగా వెన్నెముకలా ఉన్న విధేయులను పక్కన పెడుతున్నారని, కేవలం తన కనుసన్నల్లో మెలిగేవారికే పదవుల్లో పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**సామాజిక సమీకరణాలపై అసంతృప్తి..**

**దళిత, గిరిజనులకు అన్యాయం?**

పేదల పక్షాన, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే సీపీఐలో.. ఇప్పుడు 'సామాజిక వివక్ష' చోటుచేసుకుంటోందనే వార్త పార్టీ ప్రతిష్టను మసకబారుస్తోంది..? నెల్లికంటి సత్యం తన సామాజిక వర్గానికి చెందిన వారికే ప్రాధాన్యత ఇస్తూ, పార్టీలో కీలకమైన దళిత, గిరిజన నాయకులను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అట్టడుగు వర్గాల గొంతుకగా ఉండాల్సిన నాయకుడు, స్వజాతి పక్షపాతం చూపడం సిద్ధాంతాలకే తూట్లు పొడవడమేనని, కొందరు సీనియర్ కామ్రేడ్లు వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం.


**కాంగ్రెస్ ఎమ్మెల్యేతో దోస్తీ.. పార్టీ మార్పునకేనా?**

మునుగోడులో రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్న అంశం.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో, నెల్లికంటి సత్యం ప్రదర్శిస్తున్న సాన్నిహిత్యం. ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాల్సిన నాయకుడు, అధికార పార్టీ నేతపై ప్రశంసలు కురిపించడం వెనుక రాజకీయ అంతరార్థం, ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రానున్న రోజుల్లో ఆయన కండువా మార్చే యోచనలో ఉన్నారని, అందుకే గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నారని, మునుగోడు




నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతోంది.!

పదవి రాకముందు కార్యకర్తలతో కలిసి నడిచిన నేత, పదవి వచ్చాక తన మార్గమే వేరన్నట్లు, వ్యవహరించడంపై కేడర్ గుర్రుగా ఉంది. పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, రాష్ట్ర అధిష్టానం జోక్యం చేసుకోవాలని మునుగోడు కామ్రేడ్ లు కోరుతున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదులు ఇవ్వడానికి కొంతమంది ఎర్రదండు సిద్దమైందని సమాచారం.? మునుగోడులో ఎర్రజెండా రెపరెపలాడాలంటే, వ్యక్తిగత రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.. సామాన్య కార్యకర్త నుండి ఎమ్మెల్సీగా ఎదిగిన నెల్లికంటి, కంటి చూపులో వెన్నంటి నడిచిన, కార్యకర్తల ఊసు లేదంటున్నారు సొంత పార్టీ నేతలే..!? ఇప్పటికే విభజిస్తూ పార్టీని నడిపిస్తున్నట్లు, కొంతమందికే సొంతమైన సత్యంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఏదేమైనా కన్నతల్లి లాంటి కమ్యూనిస్ట్ పార్టీని మరవద్దని, సొంత లాభాల కోసం కార్యకర్తలను దూరం చెయ్యొద్దని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఎదిగిన కొడుకు నడిపించిన చెయ్యిని వదిలిపెట్టినట్లు, సత్యం కాంగ్రెస్ మార్గాన్ని ఎంచుకోవచ్చునేమోనని, అనేకులు అభిప్రాయపడుతున్నారు..!?నెల్లికంటి ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తం అవుతున్నప్పటికి, అలాంటి అనుచిత నిర్ణయం సత్యం తీసుకోబోడని కూడా అనుకొస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.



## ఏఐటీయూసీ మినిస్ట్రీయల్ వింగ్ ఆధ్వర్యంలో పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

**మంచిర్యాల, 28, (క్రైమ్ మిర్రర్):** సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మినిస్ట్రీయల్ వింగ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో సుదీర్ఘకాలంగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ వి. బాలయ్య, జూనియర్ సివిల్ ఇంజనీర్ గట్టయ్యలను శ్రీరాంపూర్ జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థకు వారు అందించిన దీర్ఘకాల సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీయల్ వింగ్ శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్‌తో పాటు జి.ఎం. కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, జి.ఎం. ఆఫీస్ ఫిట్ కార్యదర్శి సందీప్, సిహెచ్‌పి పిట్ కార్యదర్శి జిల్లాల రవి, జి.ఎం. ఆఫీస్ ఫిట్ నాయకులు రాజేష్, చింతకాని సురేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను స్మరించారు. సంఘ ఐక్యతను చాటేలా, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## దరోగపల్లి అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసిన ఎంపీవో



**పెంచికల్పేట, (క్రైమ్ మిర్రర్):** మండలంలోని దరోగపల్లి గ్రామములోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీవో మహేందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందించే సమయంలో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో సమయపాలన పాటిస్తూ సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. తనిఖీ అనంతరం కేంద్ర నిర్వహణపై వివరాలు తెలుసుకొని అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణిహరీష్ పంచాయతీ సెక్రటరీ మధుకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీయాలి....**

**ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ బి. శిరీష**

**చౌటుప్పల్,ఫిబ్రవరి 28, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పై ఆసక్తి పెంచుకొని సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణలు చేస్తూ క్రమశిక్షణతో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష అన్నారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపల్ బి శిరీష ఉపాధ్యాయులతో కలిసి భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న "రామన్ ఎఫెక్ట్ "ను ప్రపంచానికి చాటి చెప్పారని విద్యార్థులకు తెలిపారు. ఈ చారిత్రాత్మక ఆవిష్కరణే ఆయనకు 1930లో నోబెల్ బహుమతిని తెచ్చిపెట్టిందన్నారు. పాఠ్యాంశాలను నిజజీవితంతో ముడిపెట్టి పరిశోధనాత్మకంగా చదవడం,నిత్య జీవితంలో జరిగే అంశాలను ప్రశ్నించడం ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని తెలిపారు. విద్యార్థి దశలోనే మెదడుకు పదును పెట్టి జ్ఞానాన్ని పెంచుకున్న వారే అబ్దుల్ కలాం వంటి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ వంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చన్నారు.





అనంతరం విద్యార్థులు తయారుచేసి ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనశాలను సందర్శించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయాలి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు మార్చి 1 వ తేది ఆదివారం నిర్వహించే కృతజ్ఞత సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను హామీలను అమలుపరిచేందుకు ప్రభుత్వం ఒక కమిటీని వేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభకు 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు



శీలం స్వామి కార్యదర్శి కదిరేని స్వామి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ మల్లశీ వెంకటేశం కొండూరు శ్రీరాములు కన్నెకంటి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి**

**చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 28, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పై ఆసక్తి పెంచుకొని భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఫిబ్రవరి 28 నేషనల్ సైన్స్ డే ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ గారికి నోబెల్ ప్రైజ్ వచ్చిన సందర్భంగా నేషనల్ సైన్స్ డే స్థానిక పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అబ్దుల్ కలాం, ఎం ఎస్ స్వామినాథన్, ఎల్లాప్రగడ సుబ్బారావు, న్యూటన్, లూయి పాశ్చర్, ఐన్స్టీన్, మేడం క్యూరీ, సునీత విలియమ్స్, వంటి గొప్ప శాస్త్రవేత్తల వేషధారణలో విచ్చేసి వారి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.




విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాల నమూనాలను తయారు చేసిన ప్రాజెక్టులను పాఠశాల ఆవరణలో ప్రదర్శించి వాటిని తయారు చేసిన విధానము,వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అవి పనిచేసే పద్ధతులను వివరించినారు.పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రదర్శన తిలకించి ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని వారిని అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ... మానవ మనుగడకు సైన్స్ లో వచ్చే నూతన ఆవిష్కరణలు మానవాళికి ప్రయోజనకరంగా ఉండాలని విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలు విచ్చేసి నవీనీకరణలు సృష్టించాలని ఆకాంక్షించారు. సైన్సు ఉపాధ్యాయులను సన్మానించి,సర్ సివి రామన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు .



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామ రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.రైతులకు కెమికల్ ఫ్రీ వ్యవసాయం ఏ విధంగా చేయాలి అనగాపురుగుమందులు,ఎరువులు,లేకుండా సహజ సిద్ధంగా దొరికే పశువుల పేడ,జీలుగ,జనము జీవామృతం,ఘన జీవామృతం ఉపయోగించి సేంద్రియ వ్యవసాయం ఏ విధంగా చేయాలో వివరించడంజరిగింది.వాటి యొక్క ఉపయోగాలు వలన భూసారం పెరగడమే కాకుండా నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం నివారించవచ్చు అలాగే ఆరోగ్యం కూడామెరుగుపరుచుకోవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమంలో పహిల్వాన్ పూర్ గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి ఏ ఈ ఓ మహేష్,బద్దం భాగ్యమ్మ,గ్రామ రైతులు పాల్గొన్నారు.అలాగే రైతులకు సంబంధించి మట్టి నమూనా సేకరించి మట్టి పరీక్షలు నిర్వహించడం జరిగింది.సాయిల్ హెల్త్ కార్డ్స్ రైతులకు అందించడం జరిగింది.

# ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలకు వీల్ చైర్ అందజేసిన

**మునుగోడు నియోజకవర్గం**

**మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్**



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలకు వీల్ చైర్ పంపిణీ చేసిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాలకు వచ్చే వృద్ధుల లోపలికి వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని నావంతు సహాయంగా వీల్ చైర్ అందజేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలకు నా వంతు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటాను అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రవీనా వైద్యశాల సిబ్బంది, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బొంగు ముఖేష్, ఎండి యూసుప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక



పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లీలావతి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అదేవిధంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, ధనమ్మ ,అనిత, సబిత, ఘని పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశానికి ప్రమాదం

- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే బాధ్యత కమ్యూనిస్టులదే.. 
- కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది
- ఖమ్మం బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ... బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా త్రీ టౌన్ లో రెడ్ షర్ట్స్ అండ్ శారీస్ ధరించి 'యర్రా' కవాత్
- దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోనూ ప్రమాదం





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ... ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి... దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు.

**ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి..**

కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా... అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని, ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

**దేశానికి ట్రంప్ ప్రమాదం**

దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కోడి కాళ్లు, సోయాబీన్, మొక్కజొన్నలు, పాల ఉత్పత్తులు, మిర్చి, పసుపు తదితర అమెరికా పంట ఉత్పత్తులను దేశం దిగుమతి చేసుకోవడం ద్వారా పౌల్ట్రీ, డెయిరీ రంగాలు దివాళా తీస్తాయన్నారు. 38 శాతం గా ఉన్న పాడి రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతింటారని హెచ్చరించారు.

**24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. దేశంలో వైషమ్యాలు సృష్టించే కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలను నిర్మించారు కాబట్టే శ్రీకాంత్ చిరస్మరణీయునిగా నిలిచారని అన్నారు.

**సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే పేదలకు ఇండ్ల పట్టాలు**

సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతృత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోస్ బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షించారు.

**'యర్రా' కవాత్..**

శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు రెడ్ షర్ట్స్, శారీస్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మనవళ్ల ప్రదర్శించిన కర్ర సాము ఆకట్టుకుంది. సెంటర్ లో ఏర్పాటుచేసిన శ్రీకాంత్ విగ్రహాన్ని బీవీ రాఘవులు ఆవిష్కరించారు. శ్రీకాంత్ ను అంతిమ గడియల నుంచి కాపాడేందుకు యత్నించిన వారిలో ఒకరైన మధురై ఎంపీ వెంకటేష్ ఈ విగ్రహావిష్కరణకు రావాల్సి ఉందని, మార్చి నెలలో ఆరు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోనూ ఎలక్షన్స్ జరుగుతున్న దృష్ట్యా ఆయన రాలేకపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సత్తుపల్లి, మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యనారాయణ రెడ్డి, మడుపల్లి గోపాల్ రావు, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తదితరులు పాల్గొన్నారు.



## టీజీ మోడల్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో టీజీ మోడల్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా అన్నారు. టీజీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం సర్పంచ్ ని , పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మందు గుల బాలకృష్ణ, సుర పెల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ హలీమా యూసుఫ్ ఖాన్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు గౌడ్, ఈసం శివకుమార్, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సన్మానసభ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెనువెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం అమలుచేశారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో మార్చి 6 న హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరుగనున్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి సన్మానసభను మాదిగ ఉద్యోగులు అందరూ విజయవంతం చేయాలని కోరుతూ ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్ర బాబురావు కిరణ్ చక్రవర్తి వి చిన్నబాబురావు చేకూరి రమేష్ సగ్గుర్తి రామారావు పొనుగోటి రవి పేరెల్లి శ్రీను పిట్టపింజర నాగేశ్వరరావు కుక్కల రామారావు మరికంటి కన్నారావు కుక్కల బాబురావు తూరుగంటి దశరథ కాంపాటి బిక్షపతి సిహెచ్ వెంకన్న పలిమల రమేష్ గురజాల నరేష్ యడల్లి వెంకట్ పరిమళ రాము గద్దల నాగరాజు మాతంగి అనిల్ రవికుమార్ నాగరాజు సైదులు రాజేష్ సూర్యం తదితరులు పాల్గొన్నారు .



# జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి టేకులసోమారం విద్యార్థి ఎంపిక




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఉపకార వేతనానికి టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని దంతూరి హరిణిఎంపికయ్యారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ శనివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు.ఈ నేషనల్ స్కాలర్షిప్ ఎంపిక కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో దంతూరి హరిణి చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి స్కాలర్షిప్ ఎంపికయ్యారు.ఈ స్కాలర్షిప్ తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 ఉపకార వేతనంఅందుకుంటారు. జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థినీ ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేగూరి పద్మమ్మ,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ ను సన్మానించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్



**చౌటుప్పల్,ఫిబ్రవరి 28, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా సలహాదారులు విశ్వనాథ్ చంద్రశేఖర్, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు తోర్పునూరు సాయిలు గౌడ్, సహాయ కార్యదర్శి రోషనారీ రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, కందగట్ల కృష్ణ, దోర్నాల వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఫోటో, వీడియో గ్రాఫర్స్

- ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘంచే ఆర్థిక సాయం అందజేత



**చౌటుప్పల్, ఫిబ్రవరి 28, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, తంగడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇటుకమల్ల మహేందర్ గత కొద్దిరోజుల నుండి రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యులు శనివారం వారి ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. చౌటుప్పల్ మండల కమిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం తరపున 39,501 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇటుక మల్ల మహేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా గౌరవ సలహాదారులు విశ్వనాథ్ చంద్రశేఖర్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు తోర్పునూరి సాయిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం రుషి, సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, చింతల గణేష్, కందగట్ల కృష్ణ, కత్తుల ప్రవీణ్,ఎర్ర శివ,నాని,సతీష్,దోర్నాల వాసుదేవ్,దొనకొండ అనిల్ పాల్గొన్నారు.

# వామ్మో వీధి కుక్కలు ప్రతి వీధిలో గొర్రెల మందను తలపిస్తున్న కుక్కల గుంపు వీధుల్లో రోజంతా స్వైర విహారం

- గుండెల్లో దడ పుట్టిస్తున్న వైనం
- తీవ్ర భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు
- బాధితులను పరామర్శించిన డిఎంహెచ్వో, డిపిఓ



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** వామ్మో వీధి కుక్కలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్న జనం రోడ్ ఎక్కాలంటేనే గుండెల్లో దడ ప్రతి వీధిలో డజనుకు పైమాటే. రోజంతా స్వైర విహారం చేస్తూ గొర్రెల మందను తలపిస్తున్న కుక్కల గుంపుతో జనం హడలిపోతున్న వైనం. గత కొంతకాలంగా అనేక గ్రామాల్లో జనంపై గుంపులుగా దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వీధి కుక్కలకు వింత జబ్బులు రావడంతో పాటు జనంపై దాడి చేస్తుండడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు నిత్యం ఇంటి వద్ద ఉంటున్న చిన్నపిల్లలు వృద్ధుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయంతో కుటుంబ సభ్యులు వణికిపోతున్నారు. శనివారం మండలంలోని ముజ్జుగూడెం, నేలకొండపల్లి, ఆచార్లగూడెం గ్రామాలలో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ 8 మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనతో జనం ఉడికిపడ్డారు. గాయపడిన బాధితులను వెంటనే గ్రామస్తుల సహకారంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి రాంబాబు హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులకు అందించాల్సిన వైద్య చికిత్సలపై స్థానిక డాక్టర్లకు పలు ఆదేశాలు చేశారు. బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైన ఇంజక్షన్లు మందులను అందించాలన్నారు. జిల్లా పంచాయతీరాజ్ అధికారి రాంబాబు ఆయా గ్రామాలను సందర్శించి సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచ్, అధికారులకు పలు ఆదేశాలు చేశారు. గ్రామాలలో సంచరించే కుక్కలను తక్షణమే తరలించాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ కుక్కల దాడిలో గాయపడిన బాధితులకు అవసరమైన ఇంజక్షన్లు మందులు సరిపడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కుక్కల దాడిలో గాయపడిన బాధితులు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాలలో కుక్కల సంచారం పట్ల గ్రామస్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీధుల వెంట కుక్కలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు





**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో ):** నేలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వెంగళం విశ్వనాథ మాట్లాడారు రెడీమేడ్ రంగంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న టైలర్స్ వృత్తి పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు టైలర్స్ కు ప్రత్యేక రాయితీలు అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మహేశ్వర అప్పారావు తుమ్మ వెంకటరావు యాకోబు వాసు హరి విశ్వేశ్వర రావు సుబ్బారావు సత్యనారాయణ ఎల్లేష్ గౌస్ శ్రీను రమేష్ కాసిం రఫీ జనార్ధన్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల దాహార్తి తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

- అమ్మగూడెం గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నెలకొండపల్లి మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామం లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మీ చంద్రశేఖర్ . గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పొట్ట రామారావు జ్ఞాపకార్థం ఐదు లక్షల రూపాయల తో వెంకటేశ్వర గార్డెన్ ఎండి పొట్ట చంద్రశేఖర్ తన అన్న పేరుతో వాటర్ ప్లాంట్ ను సొంత నిధులతో ఏర్పాటు చేశారు ఈరోజు వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ కుటుంబ నిధులతో వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు వార్డు సభ్యులు భవాని కళ్యాణి వెంకటేశ్వర్లు నరసయ్య చంద్రశేఖర్ అడపాల రవీందర్ రామారావు నాగేశ్వరరావు సత్యం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు








# నేలకొండపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)::** నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు-2026లో భాగంగా "నేలకొండపల్లిలోని బౌద్ధ స్మారక చిహ్నాలు ఒక చారిత్రక అధ్యయనం" అంశంపై శనివారం స్థానిక నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపాన్ని సందర్శించారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఆర్. వెంకట్రాజమ్ విద్యార్థులకు నేలకొండపల్లి యొక్క ప్రాచీనత బౌద్ధ స్తూపం యొక్క వివరాలు, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక రంగం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి విద్యార్థులను మెంటర్ ను అభినందించారు.

# ఘనంగా గాయత్రి స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం






**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ** పట్టణ కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శనివారం సెల్ఫ్ గవర్నమెంట్ డే జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి తమ బాధ్యతను నిర్వర్తించారు. దానిలో భాగంగానే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వేషధారణలో పదవ తరగతి విద్యార్థులు గూడూరు సాత్విక్ రెడ్డి మరియు హుజ్జెర్ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపల్ వేషధారణలో అక్షయ, జెడ్పీ చైర్మన్ ఉషశ్రీ, కలెక్టర్ గా ఝాన్సీ ఎంఈఓ గా శరణ్య, ఎంపీడీవో గా అక్షిత, గవర్నర్ గా హర్షశ్రీ సర్పంచ్ గా తులసీరామ్ హోమ్ మినిస్టర్ గా సాయి నిహాల్ డీఈవోగా సాయి సంజన తమ విధులను నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ అనురాధ పిల్లలకు సూచనలు ఇస్తూ క్రమశిక్షణతో మెలిగే ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బి.హెచ్.ఈ.ఎల్ బస్ డిపో సేవలు పునరుద్ధరించాలి

- ప్రభుత్వం తక్షణమే స్పందించాలి
- యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు మరియు పారిశ్రామిక కార్మికులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించాలని యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో బి.హెచ్.ఈ.ఎల్ బస్ డిపో నుంచి అందుబాటులో ఉన్న సిటీ, రూరల్ బస్ సర్వీసులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవని తెలిపారు.

### డిపో విలీనంతో అస్తవ్యస్తమైన రవాణా వ్యవస్థ

బి.హెచ్.ఈ.ఎల్ బస్ డిపోను హెచ్.సి.యు డిపోలో విలీనం చేయడం, అలాగే సికింద్రాబాద్ రీజియన్‌కు చెందిన డిపోను రంగారెడ్డి రీజియన్‌లో కలపడం వల్ల స్థానిక రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందని మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాల కారణంగా ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

### దూర ప్రాంతాల నుంచి బస్సులు గంటల తరబడి నిరీక్షణ

ప్రస్తుతం బస్సులు హెచ్.సి.యు, కూకట్‌పల్లి వంటి దూర ప్రాంత డిపోల నుంచి పటాన్‌చెరు బస్ స్టేషన్‌కు రావాల్సి వస్తుండటంతో తీవ్ర ఆలస్యం జరుగుతోందన్నారు. ట్రాఫిక్ జామ్‌లు, సాంకేతిక సమస్యల కారణంగా బస్సులు సకాలంలో రాకపోవడంతో శంకర్‌పల్లి, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బొంతపల్లి కమాన్ వంటి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు, సామాన్య ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వివరించారు.

### ఇంధన వృథా ప్రజలకు సమయ నష్టం

ఈ పరిస్థితి వల్ల ఒకవైపు ఆర్టీసీకి ఇంధనం వృథా అవుతుండగా, మరోవైపు ప్రజలకు అమూల్యమైన సమయం



నష్టపోతోందని మెట్టు శ్రీధర్ తెలిపారు. ఈ సమస్యకు మూలకారణమైన డిపో విలీన నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని ఆయన కోరారు.

### ఎలక్ట్రిక్ బస్ డిపోను మంజూరు చేయాలి

కాలుష్య రహిత రవాణా లక్ష్యంగా ప్రభుత్వం 2,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 14 కొత్త ఆర్టీసీ డిపోలను ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో పటాన్‌చెరుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఎలక్ట్రిక్ బస్ డిపోతో పాటు ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

### పారిశ్రామిక కేంద్రమైన పటాన్‌చెరుకు ప్రత్యేక శ్రద్ధ అవసరం

పారిశ్రామిక కేంద్రంగా ఉన్న పటాన్‌చెరును 'ఫోర్త్ సిటీ' తరహాలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, రవాణా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి బస్సుల సంఖ్యను పెంచాలని మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు.

### లేకపోతే ఆందోళన కార్యక్రమాలు

ఈ అంశంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, నియోజకవర్గ ప్రజలు మరియు విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మెట్టు శ్రీధర్ హెచ్చరించారు.

# ఘనంగా జాతీయ దర్జీల దినోత్సవం

- ప్రభుత్వం టైలరింగ్ లను ఆదుకోవాలి...
- అసోసియేషన్ అధ్యక్షులు మార సంగమేశ్వర్




**చౌటుప్పల్, ఫిబ్రవరి 28, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జెంట్స్ అండ్ లేడీస్ టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ దర్జీల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మార సంగమేశ్వర్ మాట్లాడుతూ... కుట్టు మిషన్ దారులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్, ఉచిత బీమా, హెల్త్ కార్డులు, రుణాలు, ఇళ్ల స్థలాల వంటివి మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రెడీమేడ్ దుస్తులు రావడం వలన తమ వృత్తి కుంటుబడి ఆర్థికంగా టైలరింగ్ వృత్తిదారులు వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 50 సంవత్సరాలు పైబడిన టైలరింగ్ లకు పెన్షన్ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ దర్జీల దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవ అధ్యక్షులు ఆదిమూలం శంకర్, రాపోలు ఈశ్వర్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వనమాన దశరథ, ప్రధాన కార్యదర్శి గంటి వెంకటేశ్వర్లు, కోశాధికారి బడుగు కృష్ణ, సహాయ కార్యదర్శి సురా భూమేష్, గౌరవ అధ్యక్షులు ఆదిమూలం శంకర్, కార్యవర్గ సభ్యులు దశరథ, వెంకటేష్, నరసింహ యాదగిరి, గణేష్ భాస్కర్, రవి, ప్రహ్లాద విజయ్ బాలాజీ, వెంకటేష్ శ్రీను పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన సూరారం వార్డు సభ్యులు

- సానుకూలంగా స్పందించిన మంత్రి

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మరియు రైతులు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను మంథని లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి రైతుల సమస్యలను విన్నవించారు. గ్రామంలోని దాదాపు రెండు వందల మంది రైతుల వద్ద బోనస్ డబ్బులు పడటం లేదు అని డబ్బులు త్వరగా పడేలా చొరవతీసుకోవాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఓడేటి లక్ష్మరెడ్డి, చల్ల మహేష్, మేకల రాజు, గోల్కొండ అంకమ్మ, తుడిచర్ల సోని మరియూ రైతులు రైతుల ఓడేటి రాజిరెడ్డి ఓడేటి రవీందర్ రెడ్డి, ముల్కల రమేష్, బండం బాపు బండం లచ్చయ్య పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- త్రినిటీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం
- మండల విద్యాధికారి ఈ. గురువారావు



**చౌటుప్పల్.ఫిబ్రవరి 28. క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పై ఆసక్తిని పెంచుకొని సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణలు చేస్తూ భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని మండల విద్యాధికారి ఈ గురువారావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను చైర్మన్ కేవీబీ కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఈ గురువారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. విద్యార్థులు తయారుచేసి ప్రదర్శనశాలలో ఉంచిన సైన్స్ పరికరాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఈ గురువారావు మాట్లాడుతూ... ప్రపంచ అత్యుత్తమ పురస్కారమైన నోబుల్ బహుమతిని 1930లో గ్రహించిన సర్ సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28న ఆవిష్కరించిన దానికి గాను మనదేశంలో జాతీయ సైన్స్ దినముగా నేడు జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలిపారు . బాలబాలికలు ఏ.ఐ పరిజ్ఞానంతో విద్యార్థులు తయారు చేసిన పరికరాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. భారతీయ వ్యవసాయ పొలాలలో అతి తక్కువ ఖర్చుతో ప్రకృతికి అనుకూలంగా మలుచుకొని ఫోన్లో నిక్షిప్తమైన యాప్ తో భూసారవంతము, అవసరమైన ఖనిజాలు, పోషకాలు ఏసమయానికి ఏవి అవసరమో కనుగొంటూ వాటిని అమర్చిన పరికరాలతో సమయానుకూలంగా ఎలా వాడాలో విద్యార్థులు తెలియజేశారు. అలాగే రోడ్ సేఫ్టీ లో ఏఐ పరిజ్ఞానంతో వాహన చోదకులు లేకుండానే వాహనాలను నిక్షిప్తపరిచిన గమ్యస్థానానికి చేరుకోవడం, రెండు రోబోలతో ఫుట్ బాల్ ఆడుకోవడం హైవే పై ప్రయాణిస్తున్న వాహనాల స్పీడ్ సేఫ్టీ ప్రికాషన్స్ లో భాగంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, వాటిని గుర్తించి హెచ్చరించడం లాంటి పరికరాలను ఐఐటీ విద్యార్థులతో పోటీపడి తయారు చేయడాన్ని చూసి ఆశ్చర్య పోయారు. ఈ ప్రదర్శనలో సైన్స్ కి సంబంధించిన వివిధ ఎక్స్పరిమెంట్లో ,చంద్రయాన్ లాంటి అంతరిక్ష ప్రయోగ పరికరాల ప్రదర్శన అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,పాఠశాల చైర్మన్ కె వి బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు మాలిక్ ,సంధ్యారాణి, శ్రీ వాణి ,నీరజ ,లక్ష్మీ ప్రియ, మౌనిక, ప్రత్యూష ఏఐ బోధకురాలు నందిని, లక్ష్మణ్,అరుణ్ పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీ లో మూడవ రోజు ఈ బాజా సే ఇండియా 2026 పోటీలు

- టెక్నికల్ ఇన్స్పెక్షన్, బ్రేక్ టెస్ట్లలో బగ్గీల సత్తా
- డైనమిక్ ఈవెంట్స్లో విద్యార్థుల ఇంజనీరింగ్ ప్రతిభ
- 42 వాహనాలకు టెక్నికల్ క్లియరెన్స్, 35 బగ్గీలు ఫైనల్‌కు అర్హత
- రేపు ఫైనల్ ఎండ్యూరెన్స్ రేస్ ఉదయం 8:30 నుంచి
- క్లాస్‌రూమ్ వెలుపల అనుభవాధారిత విద్యపై నిపుణుల చర్చ
- అకాడమియా-ఇండస్ట్రీ గ్యాప్ తగ్గించడమే లక్ష్యం
- బాజా సే ఇండియా ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ లెర్నింగ్
- భద్రతా ప్రమాణాలతో నాణ్యమైన పోటీ నిర్వహణ

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 28:** నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జరుగుతున్న ఈ బాజా సే ఇండియా 2026 పోటీలు మూడో రోజు శనివారం ఉత్కంఠభరితంగా కొనసాగాయి. స్టాటిక్, డైనమిక్ ఈవెంట్స్‌తో పాటు సబ్జెక్ట్ ప్యానల్ డిస్కషన్లు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డా. వేముల మురళీకృష్ణలు మాట్లాడుతూ... మూడో రోజు విద్యార్థులు టెక్నికల్ ఇన్స్పెక్షన్, బ్రేక్ టెస్ట్ ప్రక్రియల్లో తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను ప్రతిభావంతంగా ప్రదర్శించారని తెలిపారు. వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశాన్ని కఠినంగా పరిశీలించామని పేర్కొన్నారు. డైనమిక్ ఈవెంట్స్‌లో యాక్సిలరేషన్, స్లెడ్ పుల్, మాన్యువరబిలిటీ, స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సాయంత్రం నాటికి 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్‌ను విజయవంతంగా పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి డైనమిక్ రౌండ్స్‌కు అర్హత పొందాయి. రేపటి ఫైనల్ రేసింగ్ కోసం బగ్గీలు అన్ని సిద్ధమయ్యాయి. సహ-కన్వీనర్ శ్రీమతి లలితా పాత్ర మాట్లాడుతూ... ఈ టెక్నికల్, డైనమిక్ ఈవెంట్స్ విద్యార్థుల సాంకేతిక నూతన ఆలోచనలు, ఆవిష్కరణలకు నిదర్శనమని అన్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఎండ్యూరెన్స్ రేస్ జరగనుండగా, అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. ఇదే సందర్భంగా "క్లాస్‌రూమ్ వెలుపల విద్య అనుభవాధారిత అభ్యాస విధానం" అనే అంశంపై ప్యానల్ చర్చ నిర్వహించారు. నామ్‌టెక్ డైరెక్టర్ డా. కె.సి. వోరా మోడరేటర్‌గా వ్యవహరించారు. ఈ చర్చలో ఐఐటీ హైదరాబాద్ అకాడెమిక్ డీన్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ పాండే, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ వి.ఆర్. గణేశన్, ఖాట్మండు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గోకర్ణ పౌడెల్, ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ప్రతినిధి గరిమా ఝూంబ్, మ్యాథ్‌వర్క్స్ మేనేజర్ డా. వీర్ అలక్షేంద్ర, గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పర్శురామ్ పాక్, సే ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ నాయర్, టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్ పద్మేష్ సేవ్రా పాల్గొన్నారు. అకాడమియా ఇండస్ట్రీ మధ్య గ్యాప్‌ను తగ్గిస్తూ, విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు అందించే అనుభవాధారిత వేదికల ప్రాముఖ్యతపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమాల్లో బీవీఆర్ఐటీ ప్రిన్సిపల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలాజీ సుబ్రమణ్యం, బాజా సే ఇండియా సలహాదారు డా. కె.సి. వోరా తదితరులు పాల్గొన్నారు. పోటీలు సజావుగా సాగేందుకు కళాశాల యాజమాన్యం, మేనేజర్ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.ఎల్.ఎన్. సురేష్ నిరంతరం కృషి చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.




# చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం నందు వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తేది:03.03.2026 మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా అభిషేకం, నివేదన నిర్వహించి ఉ.7.00 గం.ల నుండి ఆలయం ద్వార బంధనం చేసి మరుసటి రోజు తేది 04.03.2026 బుధవారం రోజున సంప్రోక్షణ అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ఉ.7.00 గం.ల నుండి అర్చనలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు, దర్శనాలు ప్రారంభమగునని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలియజేశారు.

# సైనిక్ స్కూల్ ఎగ్జామ్‌లో సాన్వి సాగర్ అద్భుత ప్రతిభ

- ఆల్ ఇండియా ర్యాంక్ 1393 సాధించిన సాన్వి
- గణితంలో 150/150 సాన్వి సూపర్ అచీవ్‌మెంట్
- నల్లగొండకు గర్వకారణం సాన్వి
- చింతపల్లి బాలిక జాతీయ స్థాయిలో మెరిసింది
- గోడుకొండ్ల గ్రామం నుంచి జాతీయ ర్యాంక్





**క్రైమ్ మిర్రర్, నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన సందుపట్ల లక్ష్మణ్ సాగర్, ప్రేమలత దంపతుల ప్రథమ కుమార్తె కుమారి సాన్వి సాగర్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచింది. దేశవ్యాప్తంగా జరిగిన ఈ పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 1393 సాధించిన సాన్వి, ముఖ్యంగా గణిత శాస్త్రంలో 150/150 పూర్తి మార్కులు సాధించడం విశేషం. గ్రామీణ నేపథ్యంలో చదువుకుంటూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ విజయం ఆమె కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది. సాన్వి సాధించిన ఈ అసాధారణ విజయంపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నగూడెం గుండ్లకాడి జాతర ప్రారంభం

- 400 ఏళ్ల చరిత్రకు సాక్ష్యమైన క్షేత్ర మహిమ
- భక్తుల రద్దీకి సిద్ధమైన ప్రతాప పర్వత గిరి

**క్రైమ్ మిర్రర్,పెద్దవూర ప్రతినిధి:** విద్యా, ఉద్యోగ రంగాలకు మాత్రమే కాదు, పుణ్యక్షేత్రాలకు కూడా ప్రసిద్ధి చెందిన నాటి నీలగిరి, నేటి నల్లగొండ జిల్లాలో చిన్నగూడెం గుండ్లకాడి జాతర ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. నల్లగొండకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలోని పెద్దవూర మండలం శిరసనగండ్ల శివారులో గల చిన్నగూడెం గ్రామ సమీపంలోని గుండ్ల సమూహాలతో అలరారే ప్రతాపగిరి పర్వత గుహలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి జరిగే మహోత్సవమే ఈ గుండ్లకాడి జాతర. గుహలో స్వామి గ్రామ హృదయంలో విశ్వాసం ప్రతాపగిరి గుహలో కొలువై ఉన్న స్వామి శేషరూపంలో సంచరిస్తూ భక్తులకు దర్శనమిస్తారనే విశ్వాసం స్థానికంగా బలంగా ఉంది. నాగు పాము రూపంలో మొగలి రేకుల పరిమళంతో, తెల్లని కేశపాశాలతో దర్శనమిస్తారనే నమ్మకం తరతరాలుగా గ్రామస్తుల హృదయాల్లో నిలిచింది. గ్రామ ప్రజల విశ్వాసం ప్రకారం స్వామి గ్రామాన్ని కాపాడే గ్రామదేవత స్వరూపుడు. ఏదైనా విపత్తు సంభవించే ముందు గుట్టపై దీపాల కాంతి కనిపిస్తుందని, లేదా పాముల రూపంలో దర్శనమిచ్చి హెచ్చరిక ఇస్తారనే కథనాలు పెద్దలు చెప్పుకుంటూ వస్తున్నారు. పంటలు బాగా పండాలంటే, కష్టాలు తొలగాలంటే, పిల్లలు లేని దంపతులకు సంతానం కలగాలంటే గుండ్లపహాడ్‌పై ఉన్న తీర్థజలంతో ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ నమ్మకమే ప్రతి సంవత్సరం వేలాది మందిని జాతరకు రప్పిస్తోంది. సహజ అద్భుతాలు విశ్వాసానికి ఆధారం ప్రభుత్వ సర్వే నెం. 251 ప్రకారం 21 ఎకరాలు 10 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ గుట్టపై సహజంగా ఏర్పడిన నీటి గుండాలు ప్రత్యేక ఆకర్షణ. వాటిలో ఎల్లప్పుడూ నీరు నిలిచి ఉండటం, పెద్ద సాలగ్రామాలు కనిపించడం భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంచుతోంది. ఆ నీటిని పిల్లల గుండుకు పోస్తే సంతానం కలుగుతుందనే విశ్వాసంతో అనేక మంది కుటుంబాలు ఇక్కడ మొక్కులు పెట్టుకుంటారు. చరిత్ర చెబుతున్న క్షేత్ర వైభవం 7వ శతాబ్దంలో ప్రతాపరుద్రుడు అనే రాజుకు స్వప్నంలో స్వామి దర్శనమిచ్చి ఆలయం నిర్మించాలని ఆజ్ఞాపించారని స్థానిక పురాణ గాథ చెబుతోంది. అప్పటి నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.తరువాత యడవల్లి వంశానికి చెందిన రెడ్డి దొరలు ఆలయ అభివృద్ధికి కృషి చేసి, తిరుపతిలోని కందాల వంశ అర్చకులను ఆహ్వానించి చిన్నగూడెంలో దేవాలయ నిర్మాణం చేపట్టారు. 400 ఏళ్ల చరిత్ర గల ఈ దేవాలయం తెల్లరాయి,



సున్నపు గచ్చు నిర్మాణ శైలితో ప్రత్యేకతను సంతరించుకుంది. గర్భగుడిలో శ్రీమద్ రామానుజులు, నమ్మాళ్వారుల విగ్రహాలు శిల్పకళా శోభను ప్రతిబింబిస్తున్నాయి. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి గుట్టపైకి చేరడం కష్టమవుతుండడంతో చిన్నగూడెంలోనే ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి నిత్యార్చనలు నిర్వహించే సంప్రదాయం ఏర్పడింది. రెండు వాగులను ఉభయ కావేరులుగా, చిన్నగూడెంను శ్రీరంగంగా భావించి ప్రతిష్ఠలు చేయడం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక దృక్పథానికి నిదర్శనం.ఉత్సవాల సంబరం గ్రామమంతా పండుగ వాతావరణం ప్రతి ఏడాది తిరునాళ్ల సమయంలో చిన్నగూడెం నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను డోలుసన్నాయి నాదాలతో ప్రతాపగిరి గుట్టపైకి ఊరేగింపుగా తీసుకెళ్తారు. ప్రభల, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామాన్ని ఉత్సాహంతో నింపేస్తాయి. జిలుగు వెలుగుల విద్యుత్ దీపాలతో ఆలయం అలంకరించబడింది.ప్రస్తుతం కందాల వంశస్తుల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏడవెల్లి వంశస్థుల ఆధ్వర్యంలో ఆలయం, కల్యాణ మండపం జీర్ణోద్ధరణ పనులు పూర్తి కాగా, ఈసారి కల్యాణోత్సవం రోజున ప్రదక్షిణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు. భక్తులకు ఆహ్వానం ఈ సంవత్సరం ఉత్సవాలు ఫాల్గుణ శుద్ధ త్రయోదశి (01-03-2026) నుంచి ఫాల్గుణ శుద్ధ చవితి (07-03-2026) వరకు వారం రోజుల పాటు జరుగనున్నాయి. గ్రామ ప్రజలు తమ ఇళ్లలో మంగళహారతులు, అన్నదానాలు నిర్వహిస్తూ స్వామి సేవలో తలమునకలై ఉన్నారు. "స్వామి ఉన్నాడు కాబట్టే మా ఊరు క్షేమంగా ఉంది" అనే నమ్మకం చిన్నగూడెం ప్రజల గుండెల్లో గాఢంగా నాటుకుపోయింది. ప్రతాపగిరిపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం చరిత్ర, విశ్వాసం, గ్రామభక్తి కలిసిన ఆధ్యాత్మిక మహోత్సవంగా మరోసారి భక్తులను ఆహ్వానిస్తోంది.

# ఘనంగా కేశవదాసు శోభారాణి పదవీ విరమణ మహోత్సవం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ పి హెచ్ సి సబ్ సెంటర్ అరూర్ గ్రామంలోని పి హెచ్ సి కేంద్రంలో ఏఎన్ఎంగా పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం అరూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో శనివారం రోజు సహచర ఉద్యోగులు ఏఎన్ఎంలు ఆశావర్కర్లు గ్రామ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొని ఈ పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం ఘనంగా వేములకొండ పి హెచ్ సి పరిధిలోని సబ్ సెంటర్ల సిబ్బంది ఆశావర్కర్లు తదితరులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ వేణుమాధవి సభాధ్యక్షులుగా వ్యవహరించారు.ముఖ్య అతిథి డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ పదవి బాధ్యతలు స్వీకరించిన అరూర్ గ్రామంలోనే పదవీ విరమణ చేయడం ఈ ఘనత ఆమెకే దక్కిందని ఆయన అన్నారు.ఆమె వైద్య సేవలను కొనసాగించాలని ఆయన కోరారు వైద్య వృత్తిలో ఉండి ఎంత ఘనత సాధించడం పదవీ విరమణ రోజు ఒక పెద్ద కార్యక్రమం గా గ్రామ ప్రజలు సిబ్బంది నాయకులు నిర్వహించడం గర్వకారణం వైద్య వృత్తిలో ఆమె చేసిన సేవలు 28 సంవత్సరాల ఏకధాటి సర్వీసులు దాదాపు 16 అవార్డులు రావడం వైద్య వృత్తిలో ఆమెకే దక్కిందని ఆయన అన్నారు.పదవీ విరమణ రోజు ఇంత మంది అభిమానులు రావడం నేను నా సర్వీసులో చూసిన మూడవ వ్యక్తురాలు శోభారాణి అని ఆయన అన్నారు. పదవి విరమణ





పొందిన తర్వాత వైద్య సేవలు అందించాలని మా ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు తదితరులకు తగు సూచనలు సనాలు ఇస్తూ వైద్య వృత్తిని కొనసాగించాలని ఆయన కోరారు. అనంతరం కేశవ దాసు శోభారాణి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం విచ్చేసిన అతిధులు డాక్టర్ సుమన్ కళ్యాణ్ మాట్లాడుతూ కేశవ దాసు శోభారాణి ఏఎన్ఎం పదవి బాధ్యతలు అరూరు గ్రామంలో స్వీకరించి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం అరూరు గ్రామంలోనే నిర్వహించుకోవడం ద్వారా ఉద్యోగులు బాధ్యతలు స్వీకరించిన స్థలంలోని పదవి విరమణ చేసుకోవడం అరుదుగా ఉంటారు అన్నారు.ఆమె 28 సంవత్సరాల సర్వీసులు జిల్లా అధికారులచే కలెక్టర్లచే ఉత్తమ ఏఎన్ఎం అవార్డులు దాదాపుగా 16 అందుకున్న చరిత్ర ఆమెదని వారన్నారు. ఆమె అరూర్ గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాలు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని మహిళలకు వైద్య వృత్తిలో నైపుణ్యంతో ఆమె దాదాపుగా 1460 నార్మల్ డెలివరీ చేసిన ఘనత ఆమెకు దక్కుతుందని వారు ఆమె చేసిన వైద్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసిద్ డాక్టర్ సంతోష్ రెడ్డి డాక్టర్ రవి డాక్టర్ జ్యోతి డాక్టర్ ఉమామహేశ్వరి ఏఎన్ఎంలు తదితర ఆశా వర్కర్లు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పదవి విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నారాయణ పాఠశాలలో స్టోరీ టెల్లర్ కాంపిటీషన్ అత్యద్భుతం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** నారాయణ ఉన్నత పాఠశాల శంకరపల్లి లో స్టోరీ టెల్లర్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎంతో చక్కగా అందరి హృదయాలను దోచుకున్నారు ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు ఇలాంటి కాంపిటీషన్స్ ద్వారా విద్యార్థుల్లో నూతన నైపుణ్యాలు ఏర్పడతాయని వారిని ప్రోత్సహించారుఇట్టి కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి డీజీఎం వల్లి కుమార్ , ఆర్ఎస్ఎస్ అనిల్,స్వాతి , సంగీత , కోఆర్డినేటర్స్ కనకరాజు, అనూష , ఆఫ్రిన్, ప్రధానోపాధ్యాయురాలు దివ్య , డీన్స్ శ్రీకాంత్, కార్తీక్, ఉప ప్రధానోపాధ్యాయురాలు సనోవర్ , భాగ్యలక్ష్మి, ఏవో రాజేందర్ రెడ్డి,పాల్గొన్నారు

## శంకర్పల్లి అరుణోదయ యూత్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా శంకర్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి అరుణోదయ యూత్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ గా శంకర్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాసెట్టి చంద్రమోహన్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాయకులు గోపాల్ రెడ్డి, ప్రకాష్ గుప్తా, ప్రసాద్ రెడ్డి, పాల్గొనారు.

## వార్డు అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి: సుల్తాని సుజాత, రాంబాబు

**కోదాడ ఫిబ్రవరి 28 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు అభివృద్ధిలో ప్రజలు అధికారులు భాగస్వాములు కావాలని నాలుగో వార్డ్ కౌన్సిలర్ సుల్తాని సుజాత రాంబాబు అన్నారు శనివారం నాలుగో వార్డులో పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మురికి కాలువలను



పారిశుద్ధ కార్మికులతో కలిసి పనులను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అందుకు ప్రతి ఒక్కరూ పూర్తి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం సహాయ సహకారాలతో వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డును అభివృద్ధి చేసి మున్సిపల్ పరిధిలోని వార్డులన్నిటిలోనూ ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుల్తాన రాంబాబు పారిశుద్ధ కార్మికులు ఇరుగు మృత్యుంజయ జన్నపాల భారతమ్మ ,చుక్క రవి ,వంగూరు మరియమ్మ, గొర్రె రాణి వార్డు ప్రజలు పాల్గొన్నారు